# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

OCTOBER-2012

సంవత్సర చందా రూ.50/-

సత్యవాణి-క్రీస్తుసంఘము

# బైబిల్ లెక్చర్‌షిప్

## BIBLE LECTURESHIP, KAKINADA.

సమయం : **2012 నవంబరు 6,7,8 తేదీలు**
ఉదయం 10:00 గంటలకు.
మధ్యాహ్నం 3:00 గంటలకు.
సాయంత్రం 6:00 గంటలకు.

స్థలం : **సత్యవాణి - క్రీస్తుసంఘము**
7-9-35 సాంబమూర్తి వీధి
కుళాయిచెర్వు ఎదురుగా
కాకినాడ-533 004.

ప్రసంగీకులు : **క్రీస్తుసంఘము** లో పేరుగాంచిన
ప్రఖ్యాత అంతర్జాతీయ సువార్తికులు
మరియు స్వదేశ సువార్తికులు.

వసతి,భోజనము : ఉచితము;మొదట్లో 20/- రూ॥లు
రిజిస్ట్రేషన్‌ఫీజు చెల్లించవలెను.

మీరు కుటుంబ సమేతముగా రావచ్చును. దారిఖర్చులు ఎవరికి వారే భరించవలెను.మీరు వచ్చి ఆత్మీయముగా మేలు పొందండి.అందరికి ఆహ్వానము!అందరికిస్వాగతము!!

వందనములతో
రిక్కీగూటం
జాషువాగూటం

ఫోన్: 0884-2363722
0884-2363697

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 33 | అక్టోబరు - 2012 | సంచిక - 3

## లేఖనముల సర్వ సంపూర్ణత
(The all sufficiency of Scriptures )

ఈ రోజు దేవుడు మనకిచ్చిన లేఖనములు సర్వ సంపూర్ణములు అను సంగతిని పరిశీలించుదము. లేఖనములు సర్వ సంపూర్ణములు అనునప్పుడు మానవుని యొక్క ప్రతి అవుసరతను బైబిలునందు దేవుడు తీర్చిదిద్దెను అని నా యభిప్రాయము. దేవునిచే సృజింపబడిన మానవునికి దేవునిచే లిఖింపబడిన బైబిలు గ్రంథము అతి ప్రాముఖ్యమైనది. మానవుని సమస్తసమస్యలకు జవాబు నిచ్చుటలో బైబిలు ఎంత పరిపూర్ణమైనదంటే, దానికి మనము కలుపుటగాని, తీసివేయుటగాని లేదా అందున్న సంగతులను మార్చివేయుట గాని చేయరాదని అనేక హెచ్చరికలు ఆగ్రంథమందున్నవి (ద్వితి 4:2;2 తిమో 4:1-5; ప్రకటన 22:18,19). బైబిలుగ్రంధము నేడు అనేక వందల భాషలలో వేవేల ప్రజలతో మాటలాడుచున్నది. రాజభవనములలో అది ప్రవేశించి ఆరాజు దేవునిసేవకుడై యున్నాడని అది అతనికి చెప్పుచున్నది. ఒక పూరి గుడిసెలో ప్రవేశించి అందున్న బీదరైతు దేవుని కుమారుడై యున్నాడని అది అతనికి హామీ యిచ్చుచున్నది.

అందున్న కథలను చిన్నపిల్లలు అత్యానంద భరితులై విందురు. మహాజ్ఞానులు వాటిని ఉపమానములుగా యెంచి దీర్ఘముగా ఆలోచింతురు. ఆపదలలో అది ఆదరణ నిచ్చును, చీకటిలో వెలుగునిచ్చును, భయకంపితులకది ధైర్యము నొసగును, పాపములోబడి నశించుచున్నవారినది రక్షించును. నిశ్చయముగా బైబిలు గ్రంధము మానవుని అవుసరములను తీర్చుటకు సంపూర్ణ గ్రంధమై యున్నది. ఏలయనగా అది మానవుని సంపూర్ణముగా యెరిగిన దేవునిచే లిఖింపబడిన గ్రంధమై యున్నది. 2తిమోతి 3:16,17లో అపో.పౌలు ఇట్లు వ్రాసెను: "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది". లేఖనములు ఎందు నిమిత్తము ఈయబడెనో ఇక్కడ పౌలు చెప్పుచున్నాడు. అవి దైవజనుని సంపూర్ణముగా సిద్ధపరచు నిమిత్తము, ప్రతి సత్కార్యమునకు అతని పూర్ణముగా సిద్ధపరచు నిమిత్తము ఈయబడెను. అనగా మానవుని యొక్క ప్రతి అవుసరతను తీర్చుటకు లేఖనములు ప్రయోజనకరమై యున్నవియని దీని భావము. లేఖనములు ఎట్టి విధముగా మానవుని ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచునో పౌలు చెప్పిన సంగతిని ఇప్పుడుచూద్దాం :

దైవావేశముచే లిఖింపబడిన లేఖనములు నాలుగు విధములుగ ప్రయోజనకరమై యున్నవని పౌలు చెప్పెను. అవి: ఉపదేశించుటకు, ఖండించుటకు, తప్పుదిద్దుటకు, నీతి యందు శిక్ష చేయుటకు.

అపొస్తలులు క్రీస్తు యొక్క సంపూర్ణ సువార్తను బోధించిరి. వారు పరిశుద్ధాత్మనినడిపింపు వలన సర్వ సత్యమును బోధించిరి. ఆత్మావేశముచే క్రొత్తనిబంధనను లిఖించిరి. ఇప్పుడు మన మనుసరింపవలసిన బోధ యంతయును క్రొత్త నిబంధనగ్రంధమందు బయల్పరచబడి యున్నది. అందువలన లేఖనములను, అనగా లిఖింపబడిన వాక్యమును అతిక్రమింపరాదని 1కొరింధి 4:6 మనలను హెచ్చరించుచున్నది. అందువలననే మొదటి క్రైస్తవులు "అపొస్తలుల బోధ యందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి యని" వ్రాయబడెను (అపొ.కా. 2:42). గలతీయులకు వ్రాయుచు పౌలు ఇట్లు హెచ్చరించెను: "మేము ప్రకటించిన సువార్త గాక మరి యొకసువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు

శాపగ్రస్తుడవును గాక" (గలతి 1:8). గనుక మిత్రులారా, ఈనాడు మనము బోధించు సువార్త, అపొస్తలులు బోధించిన దాని కంటె ఎక్కువగాని తక్కువ గాని యున్న యెడల శాపగ్రస్తులము కాగలమని గ్రహించుడి. అపొస్తలులు చేసిన ఉపదేశము లేక బోధ మనకీనాడు ఎక్కడ దొరుకుచున్నది? లేఖనములు యందే గదా? అట్లయిన ఎవరయినను ప్రభువు నాకు ఫలాని సంగతులను బయలు పరచెను అని చెప్పుకొనుచున్న యెడల అట్టివాడు లేఖనమునతిక్రమించి యున్నాడు. దైవావేశము వలన కలిగిన లేఖనములు ఉపదేశము కొరకు సంపూర్ణములైన యెడల దేవుడు లేఖనములను మించి బయల్పరచవలసిన సంగతులు ఏమియును లేవని గ్రహించుకొన గలము గదా?

అటుతరువాత, లేఖనములు ఖండించుటకు ప్రయోజనకరమై యున్నవని వ్రాయబడెను. దేవుని వాక్యము ఒకని పాపమును ఎత్తి చూపించుటయేగాక, దానిని ఖండించుచు పాపమును ఒప్పుకొనచేయునట్టి శక్తి గలది. అందువలననే, "వాక్యమును ప్రకటించుము; సమయమందును, అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణ దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దింపుము, బుద్ధి చెప్పుము" అని అపొ.పౌలు తిమోతిని హెచ్చరించెను (2తిమోతి 4:2).

"శిక్షను ప్రేమించువాడు జ్ఞానమును ప్రేమించువాడు. గద్దింపును అసహ్యించుకొనువాడు పశుప్రాయుడు" అని సామెతలు 12:1లో వ్రాయబడియున్నది. "నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము, నిన్ను గద్దించినప్పుడు విసుగకుము. ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించితాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును" అని హెబ్రీ 12:5,6 లో వ్రాయబడియున్నది.

ప్రభువు మనలను గద్దించునప్పుడు మనలో యున్న తప్పులను దిద్దుటకే చేయునని దీనివలన మనకు గ్రాహ్యమగుచున్నది. మానవునిలో యున్న తప్పులన్నిటిని సరిచేయుటకు లేఖనములు సంపూర్ణములై యున్నవి. "దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్ళయిన వారందరు శిక్షలోపాలు పొందుచున్నారు. మీరు పొందనియెడల దుర్బీజులే గాని కుమారులు కారు. మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులై యుండిరి. వారియందు భయభక్తులు కలిగియుంటిమి; అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రతుకువలెను గదా?" యని హెబ్రీ 12:7,8,9 లో పౌలు వ్రాసెను మనము కూడ ఒకని గద్దించునపుడుగాని, తప్పు దిద్దునపుడు గాని ఆక్రియను

కక్షతోగాక ప్రేమతోనే చేయవలెను. దేవుని యెడల ఒకని అవిధేయతను అతనికి చూపించుటతో సరిపోదు సరిగదా అట్టి వానిని దైవజనుడు సరియైన త్రోవలోనికి తీసికొనిరావలెను. అపొ.పౌలు ఇట్లనుచున్నాడు : "సహోదరులారా ఒకడు ఏ తప్పిదము లోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచిదారికి తీసికొనిరావలెను'' (గలతీ 6:1). ఒకని సన్మార్గమున నడిపించుటకు లేఖనములు సంపూర్ణములై యున్నవి.

క్రైస్తవుడు యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందవలెనంటే అతడు విడువక నీతి యందు శిక్షణ పొందుట అత్యవసరము. దైవజనుడు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడుట లేదు అని రోమా 10:3లో వ్రాయబడియున్నది. "అయితే ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" అని దైవవేదముచెప్పుచున్నది (అపొ.కా. 10:35). దేవుని నీతిని యథార్థతను న్యాయమును లేఖనములు మనకు బయలు పరచుచున్నవి. మనమును నీతిగా నడుచుకొనునట్లు అవి ప్రయోజనకరమై యున్నవి.

మానవుని పరిపూర్ణునిగా చేయుటకు లేఖనములు సంపూర్ణములై యున్నవని మనము గ్రహించితిమి. అపొ. పేతురు ఇట్లు వ్రాసెను: "తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటి నన్నిటిని మనకు దయచేసెను" (2 పేతురు 1:3). మనుష్యుని యొక్క జీవమునకు, భక్తికి కావలసిన వన్నియును లేఖనములయందు దేవుడు మనకు దయచేసెను అని పేతురు పలికెను. అట్లయిన నేటి మన మధ్యనున్న ఆధునిక 'ప్రవక్తలు', అనగా దేవుడు తమకేదో బయల్పరచెనని చెప్పుకొనువారు అబద్ధ ప్రవక్తలు అని మనము గ్రహించుకొనగలము.

మానవుని జీవమునకు, భక్తికి, జ్ఞానమునకు కావలసిన దంతటిని దేవుడు బైబిలునందు బయలుపరచెను గనుకనే, ఆ గ్రంథమును ముగించేటప్పుడు దానికి మనము ఏమియు కలుపరాదనియు, దానినుండి తీసివేయరాదనియు ఆయన హెచ్చరించెను. ఈ సంగతి వినుడి : "ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి

నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా - ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసి వేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండజేయును" ప్రకటన 22:18,19.

పరిశుద్ధ పట్టణములో నీవు పాలు పొందవలెనని కోరుచున్న యెడల లేఖనములు ఉపదేశించు రీతిగా క్రీస్తునందు విశ్వాసముంచుము. నీ పాపములు విషయమై మారుమనసునొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (అపొ.కా. 16:31; 2:38). అటుపైన లేఖనములననుసరించి నడుచుకొనుము. అప్పుడు దేవుడు నిన్ను కూడ ప్రతి సత్కార్యమునకు సంపూర్ణునిగా సిద్ధపరచగలడు.

## దేవుడెందుకు అంత మౌనముగా యున్నారు?
## (Why is God so silent?)

పరమందొక దేవుడున్నారు! అయితే ఆయన ఎందుకు అంత మౌనముగా యున్నారు ? రోదసీ యాత్రికులు దేవుని కొరకు వెదుకుదురు గాని ఆయనను చూడక "దేవుడు లేడు, ఆయన నాకు కనబడలేదంటారు". విశ్వాసియైన వాడు రోగియై యుండి దేవునికి ప్రార్థన చేస్తాడు, గాని రోగముతోనే యుంటాడు. దేవుడు మౌనము వహించినట్లగుపడును, అతడు మరణి స్తాడు. దుర్మార్గులు తమ దుష్టత్వములో పరిధులు లేకుండా యుంటారు. వారు నీతి మంతులను బాధిస్తారు, శ్రమలు పాలు చేస్తారు, చివరకు వారే ధనవంతులగుచున్నట్లగు పడుదురు. దుష్టపాలకులు ప్రభుత్వాధికారమును చేబట్టుదురు, చెడుశాసనములను చేయుదురు, దేవుని నుండి ప్రతిఘటన యేమిలేనట్లే చాల కాలము మట్టుకు ఏలుబడి చేయుదురు. కొన్నిసార్లు దేవుడే వారికి సహాయము చేయుచున్నట్లగుపడును. అపవాది మనలను శోధించుచునే యుంటాడు మరియు నాశనమును విపత్తును సంభవింపజేయడానికి వానికిగొప్ప అధికారమియ బడినట్ల గుపడును.

దేవుడు సజీవుడై యుంటే ఆయన ఎందుకు జోక్యం చేసికోరు? ఆయన మౌనముగా ఎందుకు యున్నారు? ఆయన తన్ను తానే ఎందుకు ప్రత్యక్ష పరచకొనరు?

**ఈప్రశ్న నడిగిన వారిలో మనం మొదటి వారముకాదు :**

నేడు జీవించియున్న మనం ఈప్రశ్నలు వేసిన వారిలో మొదట వారం

కాదు. సిలువ మీద వ్రేలాడుచున్న దొంగలలో ఒకడు. "నీవు క్రీస్తువు గదా? నిన్నునీవు రక్షించుకొనుము మమ్మును కూడ రక్షించుమని" చెప్పాడు (లూకా 23:39). మరియు, "ఆమార్గమున వెళ్లుచుండిన వారు తలలూ చుచు, దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము, నీవు దేవుని కుమారుడవైతే సిలువ మీదనుండి దిగుమని చెప్పుచు ఆయనను దూషించిరి. ఆలాగే శాస్త్రులును పెద్దలును ప్రధాన యాజకులును కూడ అపహసించుచు - వీడు ఇతరులను రక్షించెను, తన్నుతానే రక్షించుకొన లేడు, ఇశ్రాయేలు రాజుగదా, యిప్పుడు సిలువ మీద నుండి దిగినయెడల వాని నమ్ముదుము" అని హేళన చేసిరి (మత్తయి 27: 39-42).

క్రీస్తు సిలువ నుండి క్రిందికి దిగి ఎందుకు రాలేదు ? అట్లుచేస్తేవారాయన యందు నమ్మిక యుంచుదుమని చెప్పారు గదా ? గాని ఆయన సిలువపైనే యుండి పోయారు, మౌనముగా యున్నారు. ఆయన అట్లు ఎందుకు చేసారు?

### క్రీస్తుసిలువపై నుండి ఎందుకు దిగిరా లేదు ?

అపవాది యేసును శోధించినపుడు దేవాలయ శిఖరమున నిలువబెట్టి " నీవు నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము. ఆయన నిన్ను గూర్చి తన దూతలకాజ్ఞాపించును, నీపాదమెప్పు డైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు అని వ్రాయబడి యున్నదని ఆయనతో చెప్పెను" (మత్తయి 4:6). అయితే క్రీస్తు ఎందుకు క్రిందికి దుముక లేదు? ఆయన దైవత్వాన్ని అతడు సవాలుచేసాడు? నిజానికి నేడు కొందరు చెప్పుచున్నట్లే వాడును చెప్పాడు: "దేవా నీవు దేవుడవైతే మాకు ప్రత్యక్ష పరచుకొనుము!" యేసు నలుబది దివారాత్రులు వుపవాసముండిన తరువాత అపవాది ఆయన యొద్దకు వచ్చి "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెల గునట్లు ఆజ్ఞాపించుమనెను" (మత్తయి 4:3). క్రీస్తు చాల ఆకలిగొని యుండెను. అపవాదికి ఆసంగతి తెలుసు, ఈ శోధన ద్వారా ఆయన దైవత్వాన్ని వాడుసవాలు చేసాడు, గాని క్రీస్తు తన భౌతిక ఆకలి తీర్చుకొనడానికి తన శక్తిని మాత్రం వినియోగింప నిరాకరించారు.

### తరుచు మనం దేవునితో పోరాడాలను కొంటాము:

దేవుని గూర్చి యోబు ఇట్లు తలంచాడు: "ఆయన నివాసము నొద్ద నేను చేరునట్లుగా ఆయనను ఎక్కడ కనుగొందునో అది నాకు తెలియబడును గాక, ఆయన సన్నిధిని నేను నా వ్యాజ్యెము

విశదపరచెదను, వాదములతో నా నోరు నింపుకొనెదను. ఆయన నాకు ప్రత్యుత్తరముగా ఏమి పలుకునో అది నేను తెలిసికొందును, ఆయననాతో పలుకు మాటలు గ్రహించుకొందును" (యోబు 23:3-5).

అనేకులకున్న కోరికనే యోబు ఇక్కడ తెలియజేసాడు. దేవుడున్నట్లగుపడదు. అనేక రీతులుగా ఆయన మౌనముగా యున్నారు. మనం దేవునితో మాటలాడగా, ఆయన స్వరం నేరుగా వినగోర్తాము. దేవునితో వ్యాజ్యమాడగోరుదుము, గాని ఆయనను మనం కనుగొన జాలకున్నాము, ఆయన ఎంత మౌనముగా యున్నారంటే నిజానికి ఆయన లేనట్లే యున్నారు!.

**పర్వతములను దేవుడు తత్తరిల్ల జేస్తేనా......?**

ప్రవక్త ఇట్లు పలికాడు : "పర్వతములు తత్తరిల్లును గాక. నీ శత్రువులకు నీ నామమును తెలియజేయుటకై అగ్నిపొదలను కాల్చురీతిగాను, అగ్ని నీళ్లను పొంగజేయు రీతిగాను నీవు దిగివచ్చెదవు గాక, జరుగునని మేమనుకొనని భయంకర క్రియలు నీవు చేయగా అన్యజనులు నీ సన్నిధిని కనబడుదురుగాక. తన కొరకు కనిపెట్టు వాని విషయమై నీవు తప్ప తన కార్యము సఫలము చేయు మరి ఏదేవునిని ఎవడు నేకాలమున చూచియుండలేదు. అట్టి దేవుడుకలడన్న సమాచారము మనుష్యులకు వినబడలేదు. అట్టి సంగతివారికి తెలిసియుండలేదు" (యెష 64:1-4). "యెహోవా ఎన్నాళ్లవరకు నన్ను మరచిపోవుదువు? నిత్యము మరచెదవా? నాకెంత కాలము విముఖుడవై యుందువు?" యని దావీదు దేవుని ప్రశ్నించాడు (కీర్తన 13:1).

**మనం పని చేయాలనే దేవుడు మౌనియై యున్నారు:**

దేవుడెందుకు మౌనముగా యున్నారు? మనం పనిచేయాలని ఆయన మౌనియై యున్నారు. పనిచేయ కపోతే మనం నిరాశ జెందుతామని ఆయనకు తెలుసు. దేవుడు ఆదామును ఏదెనులో యుంచినపుడు ఆతోటను సేద్యపరచుటకును కాయుటకును దానిలో ఉంచెను (ఆదికా. 2:15). దేవుడు విద్యుత్చ్ఛక్తిని, బొగ్గును, ఖనిజములను, లవణములను అనేకములను భూమిలో భద్రపరచి యుంచారు. నాటినుండి మానవుడు వాటిని వెలికి తీసి ఉపయోగించుటకు కృషి చేస్తునే యున్నాడు. ఆయాసామగ్రి మానవుడు సంపాదించుట కొరకు దేవుడతనికి అంతా సుళువుగా చేసి యుండవచ్చును. గాని ఆయన అట్లు చేయలేదు. మానవుడు సొరంగములను, గనులను త్రవ్వి బొగ్గు తీయవలసినదే. యుగముల తరబడి మానవుడు చలిలో బాధపడ్డాడు గాని వాని

కాళ్ల క్రిందనే దేవుడు కోట్లాది టన్నుల బొగ్గును ఉంచి యున్నారు. శతాబ్దాల తరబడి మానవుడు తన కాళ్లపై నడిచాడు లేదా, నెమ్మదిగా చలించు జంతువులను, బండ్లను వినియోగించాడు. తదుపరి అతడు పెట్రోలును, పెట్రోవాయువును కనుగొని కార్లకు, విమానాలకు వినియోగించు చున్నాడు, మానవుడు కేన్సరు కొరకు, పోలియోకొరకు, మశూచి మొదలగు మరణవ్యాధుల కొరకు విరుగుడును కనుగొనక ముందు కోట్లాది ప్రజలు మరణించారు. దేవుడు కఠినుడైనందున అట్లుచేయ లేదు గాని మానవుడు పాపము చేయగా, "నీవు నేలకు తిరిగి చేరువరకు నీముఖపు చెమట కార్చి ఆహారము తిందువు" అని దేవుడు శాసించారు (ఆది. కా. 3:19). నిజానికి దేవుడు మౌనంగా యుండి పోలేదు. ఏలయనగా మానవులు మలేరియాతో కాలిపోవుచుండగా దాని విరుగుడును ఒక చెట్టు బెరడులో ఆయన యుంచారు, యుగముల తరబడి మానవుడు బరువులు మోసి చితుకబడ్డారు. గాని వాని భారమును తొలగించుటకు అణుశక్తిని, విధ్యుత్ శక్తిని దేవుడతని ప్రక్కనే యుంచారు; తద్వారా అతని భారము తేలిక చేయబడింది.

సమస్తము చేయబడి మనకందించాలనే లోకంలో మనము జీవించుట లేదు. మనకు సంభవించే సమస్యలను గూర్చి, శోధనలను గూర్చి మనం సణుగ వచ్చును గాని అన్నీ మన కొరకే చేయబడి చేతికందించేయాలనే లోకంలో మనం లేము. ఆలోచించదగిన మేధస్సును సృష్టించి నేర్చుకోడానికియేమీ లేకపోతే, కలలు కనడానకి శక్తికలిగి కలలేమీ లేకుండా యుంటే, కనుగొనదానికి ఆసక్తికలిగి కనుగొనడానికి యేమీ లేకపోతే, జీవితం నిజంగా దుర్భరమే గదా. ఈజీవితంలో యున్న ఆనందం అంతా కనుగొనడంలోను, సాధించడంలోను, విజయాలు పొందడంలోను, కష్టనష్టాలను అధిగమించడంలోను యున్నది. ఆశ్చర్యాలు, మర్మాలు, ప్రశ్నలు జవాబులు లేకుండా యుంటే ఈ జీవితం ఎట్లుంటాది?

## ద్వేషం యొక్క సవాలులో ప్రేమ పెంపారును :

బాధలలోను, వేదనలలోను, రోగములోను, మరణములోను దేవుడు మౌనముగా యున్నందున నీవు వ్యధ చెందుచున్నట్లయితే, కష్టాలు లేకుండా ధైర్యము కలుగదు, విషాధం లేకుండా సంతోషం కలుగదు, బాధలు లేకుండా ఆదరణకలుగదు, గాయంలేకుండా స్వస్థత కలుగదని జ్ఞాపకముంచుకొనుము. ద్వేషం యొక్క సవాలులో ప్రేమ వృద్ధి పొందును. బ్రద్దలవుట వలన గుండె బలపడును, అనేక ప్రశ్నల వలన

విశ్వాసము దృఢపరచబడును, నిశీథ రాత్రిలో నిరీక్షణ తార మరింత ప్రకాశించును. కష్టపడేవానికే విశ్రాంతి. పోరాడి విజయం సాధించిన వానికే శాంతి సమాధానములు, మన పోరాటాల్లో జోక్యం చేసుకోక పోయినా, దేవుడు వాటి ఛాయలలోనే యున్నాడు, బాధను తగ్గించడు, శోధనను నిర్మూ లించడు. "నా దేవా, నాదేవా నన్నేల చేయి విడిచితివి" యని మనం కేక వేసినను తన ముఖం త్రిప్పుకొంటాడు. ఏలయనగా అంతిమ విజయంలో యున్న గొప్ప ఆనందాన్ని మనం అనుభవించాలని ఆయన కోరుకొంటాడు. నిజానికి ఆయన మనలను ఎన్నడు ఎడబాయనేరడు గాని, ఆకాశం ఎప్పుడు నీలంగానే యుంటాదని దేవుడు వాగ్దానం చేయలేదు. మన జీవిత బాటంతా పూలమయంగా యుంటాదని ఆయన వాగ్దానం చేయలేదు. వర్షం లేకుండా ఆనందాన్ని, శ్రమలేకుండా శాంతిని దేవుడు వాగ్దానం చేయలేదు, గాని నేటికి అవుసరమయిన శక్తిని, కార్మికునికి విశ్రాంతిని, నీబాటకు వెలుగును, శోధన లలోకృపను, పై నుండి సహాయాన్ని ఎడతెరిపిలేని ఆదరణను, నిత్య ప్రేమను వాగ్దానం చేసారు.

**కొండలు అదిరించినను మానవుడు నమ్మలేదు :**

మన భౌతిక నేత్రములకు కనబడకను, చెవులకు ఉరుముల ధ్వనితో వినబడకను యున్నందున దేవుడు మౌనియై యున్నాడు. ఒకప్పుడు దేవుడట్లు మాట్లాడెను గాని ఆయన ఇప్పుడు అట్లు చేయుట లేదు. దేవుడు పాతనిబంధనను గ్రహించినపుడు సీనాయి కొండ అగ్నితో మండెను, అక్కడ ఉరుములు, మెరుపులు, అంధకారము, బూరధ్వని యుండెను. ఆ దృశ్యం ఎంత భయంకరముగా యుండెనంటే ప్రజలు మోషే తో, "నీవు మాతో మాట్లాడుము మేము విందుము; దేవుడు మాతో మాటలాడిన యెడల మేము చనిపోవుదుము" అని చెప్పారు (నిర్గమ 20:18–19; హెబ్రీ 12:18–20).

పూర్వకాలమందు దేవుడు నానా విధములుగా మాటలాడెనని హెబ్రీ 1:1 చెప్పుచున్నది. సిలువ యొద్ద నున్న శాస్త్రులు పరిసయ్యులు యేసు సిలువపైనుండి దిగివస్తే మేమునమ్ముదుమన్నారు. దేవుడు వారితో ఏదో అద్భుత రీతిగా మాట్లాడితే ఆయనను నమ్ముదు మని అనేకులు నేడు తలస్తారు. కాని పాతనిబంధనలో దేవుడు నేరుగా ప్రజలతో మాటలాడెనని మనం గుర్తుంచు కోవాలి. అయినను వారాయనను నమ్మలేదు. దేవునితో వ్యాజ్యెమాడాలని యోబు కూడ తలంచాడు. దేవుడు తనతో మాటలాడలేనందున దేవుడు దావీదును మరచిపోయాడనుకొన్నాడతడు (కీర్తనర 13:1–2).

**అద్భుతాలను మానవుడు ఇట్టేమరచి పోతాడు :**

దేవుడు గగనము చీల్చుకొని మాట్లాడాలని యెషయా తలంచాడు (యెషయా 64:1). గతంలో దేవుడట్లు చేసినప్పుడు దానిని చూచిన వారు వినిన వారు తాత్కాలికంగా అబ్బురపడిరి, గాని త్వరలో మరచిపోయిరి. ఈవిషయంలో మన బలహీనతను దేవుడెరుగును. గనుకనే ఆయన మనకు చెప్పదలచు కొన్నదానిని బైబిలు గ్రంధములో మనకు రికార్డుచేయించి యిచ్చారు. మనం మరచి పోయినప్పుడు దానిని తెరచి చదువుకో వచ్చును. ఆయన ఏదో అద్భుతము చేసి మనలను బలవంతము చేయుట వలన గాక ఆయనను ప్రేమించుచున్నందు వలన ఆయన గ్రంధాన్ని చదువుతాము. అగ్నిజ్వాలలలో మండుచు యున్న ధన వంతుడు పరదైసు నుండి ఎవరైన వెళ్లి తన సోదరులకు బోధిస్తే వాళ్లు నమ్ముదు రని అనుకొన్నాడు (లూకా 16:27). గాని "మోషేయు ప్రవక్తలును చెప్పిన మాటలు వారు వినని యెడల మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరని" వానికి జవాబీయబడెను (లూకా 16:31). దేవుడు సర్వం మనకు వినబడులాగున మాటలాడుట లేదు; ఆరీతిగా ఆయన మౌనియై యున్నాడు నిజమే గాని ఆయన లిఖితపూర్వక గ్రంధము ద్వారా మనతో గంభీరముగా మాటలాడు చున్నాడు.

## మిర్యాము, తడబడు నమ్మకమైన సేవకురాలు
## (Miriam, a Faltering Faithful Servant)

ఐగుప్తులో యాకోబును అతని కుటుంబీకులును యోసేపును కలిసి కొనిన తరువాత కొన్ని వందల సంవత్సరములు గడచిపోయెను. డెబ్బది మందితో యున్న కుటుంబము గొప్ప సంఖ్యలో విస్తరించెను (నిర్గమ 1:5). యాకోబు, యోసేపులు చని పోయిరి. యోసేపును ఎరుగని ఫరో రాజు సింహాసనాసీనుడై ఐగుప్తును పాలిం చుచుండెను (నిర్గమ 1:8). ఇశ్రాయేలీ యులు సంఖ్యలో బహుగా విస్తరించి, యుద్ధ సమయమున తమ శత్రువులతో ఏకీభవించెదరనే భయముతో ఫరో ఇశ్రాయేలీయులను తన దేశములో బానిసలుగా చేసెను. దేవుడు ఇశ్రాయేలీ యులను దీవించుచు వచ్చెను. వారు దినదినము విస్తరించుచు యుండిరి. గనుక వారికి పుట్టిన ప్రతి మగ శిశువు చంప బడాలని ఫరో అజ్ఞాపించెను (నిర్గమ 1:22). నిర్గమకాండము రెండవ అధ్యా యము ధర్మశాస్త్రమునను గ్రహించిన మోషే జీవితంతో అరంభమగుచున్నది.

మోషే జన్మించిన మూడు నెలల

వరకు తన తల్లి అతని దాచిపెట్ట గలిగినది. తరువాత ఆమె వానిని దాచ లేక వానికొరకు ఒక జమ్ము పెట్టె తీసి కొని జిగట మన్నును కీలునుపూసి, అందులో ఆ పిల్లవానిని ఉంచి యేటి ఒడ్డున జమ్ములో దాని నుంచెను. వానికి అక్కడయేమి సంభవించునో తెలిసి కొనుటకు వాని అక్క దూరముగా నిలిచి యుండెను. ఫరో కుమార్తె స్నానము చేయుటకు వచ్చి ఆశిశువును కనుగొనగా, నీకొరకు ఈపిల్ల వాని పెంచుటకు హెబ్రీ స్త్రీలలో ఒక దానిని పిలుచుకొని వత్తునని చెప్పెను. ఫరో కుమార్తె మోషే తల్లినే అతని దాదిగా జీతముకు ఏర్పాటు చేసి కొనెను. ఆస్త్రీ ఆ బిడ్డను తీసికొని పాలిచ్చి పెంచెను.

మిర్యాము అహరోను మోషేల యొక్క సహోదరి (నిర్గమ 2:8). మోషే జన్మించు సరికి ఆమె 12 లేక 13 సంవత్స రముల వయసు గలది. జమ్ము పెట్టెలో యుంచబడి నీటిలో తేలుచున్న తన తమ్ముని గూర్చిన గొప్ప బాధ్యత ఆమెకు అప్పగింపబడెను. ఆ పెట్టెలోని బాలుడే పెరిగి పెద్దవాడై గొప్ప ధర్మశాస్త్రము నిచ్చెను. ఆమె తన బాధ్యతను గొప్పగా నిర్వహించెను. ఫరో కుమార్తె ఆ బాలుని కనుగొనగానే అతనికి ఒకదాదిని తీసికొని వత్తునని చెప్పి వారితల్లినే అక్కడకు తీసికొని వచ్చెను.

**నిర్గమ 15:20-21:**

తదుపరి ఎర్ర సముద్రపు ఒడ్డున మిర్యాము మనకు లేఖనములలో కనబడును. అనేక సంవత్సరముల తరువాత మోషే నాయకత్వములో దేవుడు ఎర్ర సముద్రమును రెండు పాయలుగా చీల్చి ఆరిన నేలపై ఇశ్రాయేలీయులు దానిని దాటునట్లు గొప్ప అద్భుతము చేసెను. ఫరో సైన్యములు వారిని సముద్రము మధ్యను తరుమగా వారందరు సముద్రము మధ్యలో మునిగి పోయిరి. ఒకప్పుడు భయకంపి తులై జీవించిన ఇశ్రాయేలీయులు తమ కనుగ్రహింపబడిన స్వాతంత్ర్యమును గూర్చి గొప్పగా సంతోషించిరి. వారు దేవునికి కృతజ్ఞతా స్తుతులు స్తోత్రగానములు చేసిరి. మోషేయు ఇశ్రాయేలీయులును యెహోవాకు కీర్తనపాడిరి. మిర్యాము తంబుర చేత పట్టుకొని పల్లవి పాడెను. స్త్రీలు పురుషులు కలసి స్తోత్రగానములు చేసిరి.

మిర్యాము ప్రవక్త్రియని నిర్గమ 15: 20 చెప్పుచున్నది. అనగా స్త్రీ ప్రవక్త యని అర్థము. సంఖ్యా 12:2ను బట్టి దేవుడు మిర్యాముతో మాటలాడెనని గ్రహించు కోగలము. మోషే, అహరోను, మిర్యాములు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపిం చినట్లు మీకా 6:4 చెప్పుచున్నది. ఈలేఖ నములను బట్టి మిర్యాము దేవునిచే ఏర్పాటు చేయబడిన నాయకురాలని గ్రహించుకో

గలము.

**సంఖ్యాకాండము 12 :**

పైన చూపబడిన లేఖనముల వలన మిర్యాము భక్తిగల సేవకురాలని గ్రహించుకోగలము. అయితే ఆమెకూడ మనవలె మంచి లక్షణములతో పాటు కొన్ని బలహీనతలు కలిగి యుండెను. సంఖ్యాకాండము 12వ అధ్యాయము మిర్యాము యొక్క భక్తిహీనతను తెలియజేయుచున్నది.

సంఖ్యాకాండము 12వ అధ్యాయము మిర్యాము అహరోనులు మోషే తన కొరకు ఏర్పరచుకొనిన భార్య విషయమై ఆరోపణ చేయడంతో ప్రారంభమగుచున్నను, నిజానికి వారు అసూయతో నింపబడి తమ ప్రాబల్యాన్ని, శక్తిని పెంచుకొనుటకు చేసిన ఆరోపణ అది. దేవుడు మిర్యాముకు విధించిన కఠిన శిక్షను బట్టి మోషేపై ఆరోపణలకు ఆమెయే కారకురాలని గ్రహించుకోగలము.

మోషే అహరోను మిర్యాములను ప్రత్యక్ష గుడారమునకురండని దేవుడు పిలిచెను. యెహోవా మేఘస్తంభములో ప్రత్యక్షగుడారము యొక్క ద్వారము దగ్గర నిలిచెను. ఆయన అహరోను మిర్యాములను పిలిచెను. తన సేవకులు ఎవరితో ఎట్లు మాటలాడాలో ఆయనే నిర్ణయించుకొనునని వారికి వివరించారు. ప్రవక్తతోనైతే స్వప్నములు, దర్శనముల ద్వారా ఆయన మాటలాడును. గాని మోషేతో ఆయన నేరుగా మాటలాడును. వారు ఆయన ఏర్పరచుకొనిన నాయకుడగు మోషే మీద తిరుగుబాటు చేసినందున దేవుడు వారిపై కోపపడెను. వారిని గద్దించిన తరువాత మేఘము ప్రత్యక్షపు గుడారము నుండి ఎత్తబడెను. అప్పుడు మిర్యాము హిమము వంటి తెల్లని కుష్టు గలదిగా కనబడెను. అహరోను వారి పాపమును ఒప్పుకొని వారిని క్షమించుమని వేడుకొనెను. దేవుడు వారి మారుమనస్సును అంగీకరించెను. గాని మిర్యాము తన పాపక్రియ యొక్క పర్యవసానము ననుభవించెను. కుష్టు రోగులందరివలె ఆమె పాళెము వెలుపల యుండ వలసి వచ్చెను. ఈ శిక్ష ఏడు దినములు మట్టుకు ఆమెకు కొనసాగెను.

**సంఖ్యా 20:1 :**

ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమున ప్రవేశింపక ముందు మిర్యాము తిరుగుబాటు చేసెను. ఇశ్రాయేలీయులు అవిధేయత వలన 38 సంవత్సరములు అరణ్యములో సంచరించిన తరువాత మిర్యాము చనిపోయి పాతి పెట్టబడెను" (సంఖ్య 20:1). మిర్యాము యొక్క మృతి, ఆమె పాతిపెట్టబడిన స్థలమును గూర్చి బైబిలు చెప్పుచున్నదంటే, ఇశ్రాయేలీయుల చరిత్రలో ఆమె ప్రముఖ వ్యక్తియే.

**నేర్చుకొన దగిన సూత్రములు :**

మిర్యాము యువతిగా యున్నప్పుడే తన తమ్ముని గూర్చిన బాధ్యత తన తల్లి అప్పగింపగా ఆమె దానిని ఘనముగా నిర్వర్తించినది. మరియు సమయస్ఫూర్తిని ఉపయోగించి బాలుడైన మోషేను పెంచుటకు అతని తల్లినే ఫరో కుమార్తెకు పరిచయం చేసింది.

క్రైస్తవులు బాధ్యత కలిగి యుండాలి. మన పనులను శ్రద్ధగా నిర్వర్తించాలి (ప్రసంగి 9:10). ఉద్యోగములోగాని, యింటిలోగాని సంఘములో గాని శ్రద్ధగా పనిచేయాలి(రోమా 12:11; తీతు2:5; 2:14). "మనుష్యులకు చేసినట్టుకాక, ప్రభువునకు చేసినట్టే యిష్టపూర్వకముగా సేవచేయుడి"యని పౌలు హెచ్చరించాడు (ఎఫెసీ 6:6). ఈ హెచ్చరికలు యజమానులకు, దాసులకు, సంఘ సభ్యులకు, పెద్దలకు క్రైస్తవులందరికి వర్తించును. మనము నమ్మదగిన వారమని, అప్పగింపబడిన పని కప్పగింపబడిన బాధ్యతల నంగీకరించు వార మని వారికి తెలియాలి. యేసు ఇట్లు చెప్పారు: "పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది.. అప్పుడెవడును పని చేయలేడు" (యోహాను 9:4).

మిర్యాము బాధ్యత గలికి ప్రవర్తించాలని యాకెబెదు ఎట్లు ఆమెకు బోధించినదో, మన బిడ్డలకు కూడ మనము అట్లే బోధించాలి.

నీవు మిర్యాము వలె యున్నావా? నీవు బాధ్యత గల దానివా? నీ యజమాని దగ్గర లేక పోయినను నమ్మకముగా పనిచేయుదువా? సంఘములో పిల్లలకు, స్త్రీలకు బోధించుటకు ప్రభురాత్రి భోజనమును సిద్ధపరుటకు, ఆలయమును శుభ్రపరుచటకు మొ॥గు పనులు చేయుటకు సంఘపెద్దలు నీపై ఆధారపడ వచ్చునా? లేదా నీకప్పగింపబడిన బాధ్యతల విషయమై వారు ఇంకొకరిని కూడ సిద్ధముగా యుంచుకోవాలా?

**మిర్యాము నాయకురాలు :**

ఇశ్రాయేలీయులు ఐగుప్తును వీడి కానానుకు వెళ్లునపుడు వారికి నాయకురాలుగా మిర్యాము దేవునిచే ఏర్పాటు చేయబడిన వ్యక్తి. వారు ఎర్రసముద్రమును దాటిన తరువాత తన తలాంతులను బట్టి మిగతా స్త్రీలతో కలిసి ఆమె దేవునికి స్తోత్రగానములు సలిపినది. ఆమె దేవుని యొక్క ప్రవక్త్రి.

దేవుడు తమకు ఏర్పాటు చేసిన పాత్రలలో పనిచేసే నాయకులు నేడు సంఘమునకు అవసరము. పురుషుల యొక్క ప్రాధాన్యతకు భంగము రాకుండా స్త్రీలు చేయగలిగిన పని ఎంతో యున్నది. అలాగే సంఘపెద్దల అధికార మునకు భంగముకలుగకుండా పరుషులు

చేయదగిన పని కూడ ఎంతో యున్నది. దేవుడు ప్రతివ్యక్తిని భిన్నమైన లక్షణములు తలాంతులుగల వానిగ చేసారు. ప్రతి స్త్రీ తన శక్తి సామర్థ్యాలను పరిగణించు కోవాలి. వాటిని వృద్ధి చేసికొంటూ దేవుని సేవకు తోడ్పడాలి.

నీవు ఒక మిర్యామువా? దేవుడు నీకిచ్చిన తలాంతులను వినియోగిస్తూ చిన్నవారిని ఆయన యొద్దకు నడిపించు చున్నావా? మిగతాస్త్రీలను దేవుని యొద్దకు నడిపించుచున్నావా? క్రైస్తవ స్త్రీలకు పనిచేయడానికి, నాయకత్వమునకు లెక్కలేనన్ని తరుణాలు వస్తాయి. మీలో ప్రతి ఒక్కరు మిర్యామువలె యుండాలి. దేవుని పూర్ణముగా సేవించుటకు మీ తలాంతులను వినియోగించండి.

**మిర్యాము అసూయపడినది :**

మోషే నాయకత్వమును బట్టియు, శక్తిని బట్టియు మిర్యాము అసూయ జెందినది. ఆమెయు అహరోనును దేవుని బయల్పాటును పొందుచున్నందున నాయకత్వ విషయంలో వారందరు సమానులని ఆమె భావించినది. ఇశ్రాయేలు జనాంగమునకు నాయకునిగా మోషేను దేవుడే ఏర్పరచు కొనెనని ఆమె మరచి పోయింది.

అసూయ, ఈర్ష్యరెండు కలిసే యుంటాయి. పాత క్రొత్తనిబంధనలలో అవి ఖండించబడ్డాయి(కీర్త 37:1; సామె 6:34; రోమా 13:13; గలతీ 5:21; 1 పేతురు 2:1).

యాకోబు ఇట్లు చెప్పాడు:"అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనిన వారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పైనుండి వచ్చునది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది. ఏలయనగా మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతినీచకార్యమును ఉండును. అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది. కనికరముతోను మంచి ఫలములతోను నిండు కొనినది. పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదై యున్నది" (యాకోబు 3:14-17).

అసూయ ఈర్ష్యలు రెంటికి మూలము అహం. మంచివన్నీ మనకే వుండాలి, కావాలి అని అనుకొంటాము. ఇతరులను గూర్చి యేమి పట్టించుకోము. ఇట్టి స్వభావము చిన్న పిల్లలకు సరిపోవును గాని వయసు వచ్చినవారికి అది తగదు. "నాచిత్తము కాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక" యని యేసు

ప్రార్థించెను (లూకా 22:42). మనము దేవుని ముందుంచాలి, తదుపరి యితరులను, కుటుంబాన్ని ఆఖరిగా మనలను ఉంచుకోవాలి (1 పేతురు 5:5). మనం యితరుల యోగక్షేమమును గూర్చి ఆలోచించితేనే గాని అసూయ, ఈర్ష్యలను జయించలేము. నీవు మిర్యాముపలె యున్నావా? నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించగలవా?

**మిర్యాము తిరుగుబాటు చేసినది :**

మోషేయొక్క అధికారమును బట్టి అసూయపడిన మిర్యాము దేవునిపై తిరుగుబాటు చేసినది. తన ప్రజల నాయకుడిగా దేవుడు మోషేను ఏర్పరచుకొన్నారు. మోషేకు వ్యతిరేకముగా మిర్యాము మాటలాడినప్పుడు ఆమె అతనికి అధికారమను గ్రహించిన దేవునికి వ్యతిరేకముగా మాటలాడినది.

అసూయ, తిరుగుబాటు తరుచు కలిసే ఉంటాయి. ఒక వ్యక్తికున్న అధికారమును గూర్చి ఎవరైనా అసూయ కలిగియుంటే అట్టివారిపైకి తిరుగుబాటు చేయడం సులభమే. మోషేను విమర్శించినందున దేవుడు మిర్యామును ఖండించారు. అధికారులను ప్రశ్నించి, వారిపై తిరుగుబాటు చేయునపుడు ఆయన మనలను ఖండించును (సామెత 17:11; హెబ్రీ 13:17).

నీవు మిర్యాముపలె యున్నావా? అధికారములో యున్న వారిపై తిరుగుబాటు స్వభావము నీకున్నదా? నీ ఆత్మ కాపరులగు సంఘ పెద్దలను విమర్శించుదానవా?

**మిర్యాము మారుమనస్సు జెందినది :**

దేవుడు మిర్యామును కుష్ఠ రోగముతో మొత్తగా, "అహరోను, అయ్యో నా ప్రభువా మేము అవివేకులము; పాపులమైనమేము చేసిన యీ పాపమును మా మీద మోపవద్దు" అని మోషేతో అనెను (సంఖ్య 12:11). నేను పాపము చేసాను నన్ను క్షమించు అని మిర్యాము అన్నట్లు లేఖనములలో వ్రాయబడక పోయినను, ఆమె మారుమనస్సు పొందినదని మనకు తెలుసు.

అదే రీతిగ మనము పాపము నుండి వైదొలగిన యెడల దేవుడు మనలను క్షమించును. "మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరు ఆలాగేనశింతురు" అని యేసు చెప్పెను (లూకా13:3-5). మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అనువరము మీకు అనుగ్రహింపబడునని పేతురు చెప్పాడు (అపొ.కా. 2:38).

మారుమనస్సు పొందిన వారిని దేవుడు క్షమించును. అయితే మారు మనస్సు మనపాప పర్యవసానమును తీసివేయదు. మిర్యాము ఏడు దినములు

కుష్టుతో ఏలాగు బాధపడెనో, అదేరీతిలో మనపాపక్రియల ఫలితమును మనము అనుభవింపక తప్పదు. మారు మనస్సు పొందిన దొంగ, చట్టప్రకారమైన శిక్ష ననుభవిస్తాడు. ఇకపై దొంగతనము చేయడు.

నీవు మిర్యాముపా? నీపాపము ను గూర్చి మారుమనస్సు పొందు దువా? లేదా ఎవరైనా నీకు బోధిస్తే వారిపై కోపపడుదువా?

– బోనీ రష్మోర్

## అపొస్తలుడుగా ఉండ తగిన వారెవరు ?
## (Who could be an Apostle of Jesus ?)

క్రొత్తనిబంధనలో యేసు యొక్క అపొస్తలులను గూర్చి తరుచు మనం చదువుతాము కొన్ని సార్లు క్రీస్తు యొక్క శిష్యులు అపొస్తలులు అను పదములను గూర్చి కొందరు తబ్బిబ్బులాడతారు. శిష్యుడనగా నేర్చుకొనువాడు, ఒక విద్యార్థి. గాని అపొస్తలుడనగా పంప బడిన వాడనియర్థము. యేసు యొక్క అనుచరులు అపొస్తలులతో సహా అందరు ఆయన శిష్యులే, విద్యార్థులే, అయితే ఆయన శిష్యులందరు అపొస్తలులుకారు.

**ప్రత్యక్షసాక్షులు :**

క్రీస్తు యొక్క పునరుత్థానమునకు ప్రత్యక్షసాక్షిగా యుండుటకు క్రీస్తుచే ప్రత్యేకముగా ఏర్పరచుకొనబడిన వాడు అపొస్తలుడు. ప్రభువు తన పరిచర్య ఆరంభించినప్పుడు 12మంది ఏర్పరచ బడిరి. ఆయన పునరుత్థానుడై పరమునకు ఆరోహణుడైన తరువాత యితరులు ఏర్పరచుకొనబడిరి. అపొస్తలులందరు యేసు క్రీస్తు పునరుత్థానము యొక్క ప్రత్యక్ష సాక్షులై యుండుట అత్యవసరము.

యేసు సిలువవేయ బడక ముందు రాత్రి మేడగదిలో ఆయన తన శిష్యులతో, "మీరు మొదటనుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" అని చెప్పెను (యోహా ను 15:27). ఈ మనుష్యులు యేసును గూర్చి ఎవరి దగ్గరో విన్నవారుగాక, వారాయనతో కలిసి నడిచినవారు; కలిసి భుజించారు. కలిసి నిద్రించారు. ఆయన సిలువ వేయబడుచుండగా ఆయనను చూచిన వారు. ఆయన పునరుత్థానమును పరికిం చినవారు. వారిచ్చు ప్రత్యక్ష సాక్ష్యము యొక్క బలముపై రాబోవు కాలములలో స్త్రీపురుషులు యేసును గూర్చి తెలిసి కొందురు.

**క్రీస్తు అపొస్తలులను ఎంచుకొనిన రీతి:**

తన పరిచర్య ఆరంభములో యేసు ఒక్కొక్కరిని అపొస్తలుడుగా యుండుటకు

పిలిచారు. ఇస్కరియోతు యూదా చని పోయిన తరువాత అతని స్థానములో వేరొకని అపొస్తలుడుగా నియమించ వలసి వచ్చెను. అట్లు నియమింపబడువాడు యేసుతో యుంటూ ఆయనపునరుత్థాన మునకు సాక్షియై యుండవలెను. "కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరము నకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాల మంతయు మనతో కలిసి యున్న వీరిలో ఒకడు, మనతో కూడ ఆయన పునరు త్థానమును గూర్చి సాక్షియై యుండుట అవసరమని మిగతా అపొస్తలులు చెప్పిరి. అట్టి అర్హతగల మత్తీయ అను నతడు అపొస్తలునిగా ఎంచుకోబడెను.

కొన్ని సంవత్సరముల తరువాత యేసుక్రీస్తు యొక్క కడవరి అపొస్తలుడు పిలువబడెను. క్రీస్తు చేతనే నియమింపబడిన ఆ అపొస్తలుడు తార్సువాడైన సౌలు. యేసు అతనికి ప్రత్యక్షమై ఇట్లు చెప్పెను; "నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకుని గాను సాక్షినిగాను నియమించుటకైకనబడి యున్నాను". (అపొ.కా. 26: 16). యేసు నియమించిన ఆఖరి అపొస్తలుడు పౌలు. "అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను; ఏలయనగా అపొస్తలులందరిలో తక్కువవాడను" అని పౌలు తన్ను గూర్చి చెప్పెను (1కొరింథీ 15:8-9).

పౌలుతో అపొస్తలుల సంఖ్య సంపూర్తియాయెను. గనుక ఎవడైన అపొస్తలుడను అని తన్ను గూర్చి నేడు చెప్పుకొంటే అట్టివాడు వేషధారియే, క్రీస్తు అపొస్తలుల యొక్క సాక్ష్యము క్రొత్తనిబంధనలో వ్రాయబడిన దానిని బట్టి నీవు నేను యేసునందు విశ్వాసు లమైతిమి.

– జాన్ థీసన్

## పాపములోనికి ఒక్కొక్క అడుగు
### ( Step by step into Sin )

"ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకు వేళ దావీదు పడకమీద నుండి లేచి రాజనగరి మిద్దెమీద నడుచుచు పైనుండి చూచుచుండగా స్నానము చేయు ఒక స్త్రీ కనబడెను" (2సమూ 11:2).

బైబిలు విద్యార్థులకు పైన జరిగిన సందర్భము ఎరుకే, రాజైన దావీదు తన మిద్దె యింటి మీద

నడుచుచుండగా స్నానము చేయుచున్న అందమైన ఒక స్త్రీ అతనికి కనబడెను. కామవాంఛకులోనై దావీదు రాజు బత్షెబ అను ఆసౌందర్య వతితో వ్యభచరించెను (4వ) అమె గర్భవతి ఆయెను. దావీదు యొక్క పాపము పట్టుబడెను (5వ) అప్పటినుండి ఇంతగొప్ప రాజుకు గొప్పసమస్య ఎదురాయెను!

అతని పాపమును కప్పిపుచ్చుటకొక ప్రణాళిక అతడు సిద్ధముచేసి కొనెను. దానిని గూర్చి 2సమూయేలు 11:6-13 వరకు చదివి మనము తెలిసికొన వచ్చును. గాని బత్షెబ భర్తయైన ఊరియా వలన అది ముందుకు జరుగలేకపోయెను.

దావీదు రాజు గనుక కొన్ని సంగతులు జరిగించుటకు అతనికి అధికారముండెను. ఊరియాను యుద్ధము తీవ్రముగా యున్నచోటికి పంపించి అతడు అక్కడ చంపబడునట్లు సంకల్పించెను. ఊరియాను చంపిన ఆయుధమును నేరుగా దావీదు ప్రయోగించక పోయినను, అతడు యుద్ధములో మరణించుటకు దావీదు కారకుడాయెను (11:15-24).

ఈవృత్తాంతమును మనము విశ్లేషిస్తే, దావీదు పాపము చేయుటకు ఒక్కొక్క అడుగు ఎట్లు ముందుకు వేసాడో గమనించగలము :

- దావీదు బత్షెబ స్నానము చేయుట చూసాడు (అతడింకాపాపము చేయలేదు).
- అతడు తన హృదయములో ఆమెను మోహించాడు) (అపరాధము చేసాడు).
- అతడామెతోశయనించాడు (వ్యభిచరించాడు)
- ఆమెభర్తను చంపించాడు (నరహంతకుడయ్యాడు)

కీర్తనల గ్రంధములో దావీదు వ్రాసిన 51వ కీర్తన చదువునప్పుడు అతడు కృపగల దేవుని క్షమాపణ అడుగుట చూచి మన కండ్లలో కూడ నీళ్లు వస్తాయి. అతడిట్లు క్షమాపణ నడుగుచున్నాడు.....

- నాఅతిక్రమములు నాకు తెలిసేయున్నవి. నాపాపమెల్లప్పుడు నాయెదుట ఉన్నది.
- నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసితిని, నీ దృష్టి యెదుట నేను చెడు తనము చేసియున్నాను.
- ఉత్సాహసంతోషములు నాకు వినిపింపుము. అప్పుడు నీవు విరిచిన యెముకలు హర్షించును.
- దేవా నాయందు శుద్ధహృదయము కలుగ జేయుము నాఅంతరంగములో స్థిరమైన మనస్సును నూతనము గా పుట్టించుము.

దావీదు తన పాపమును ఒప్పుకొనగా దేవుడతనిని క్షమించారు (2 సమూయేలు 12:13). గాని రాజు తన పాపము యొక్క పర్యవసానముతో జీవించ వలసి వచ్చెను. దేవుని యెదుట పక్షపాతము లేదు. పాపములను ఆయన క్షమించినను, మనము చేసిన పాపముల ప్రతిఫలమును నిర్మూలించుటకు ఆయన ఎన్నడు వాగ్దానము చేయలేదు. ఆపర్యవసానమును భరించుటకును, దాని నుండి నేర్చుకొనుటకును ఆయన మనకు సహాయము చేయును. ప్రవక్తయైన నాతాను ద్వారా దేవుడు "నీయింటి వారి మూలముననే నేను నీకు అపాయము పుట్టింతును" అని దావీదుకు తెలియజేసెను (2సమూ12:11). "మీపాపము మిమ్మును పట్టుకొనును" అనే సత్యమును దావీదు అనుభవ పూర్వకముగా తెలిసికొన్నాడు (సంఖ్యా 32:23).

దావీదు బత్షెబాల అక్రమ సంబంధము వలన జన్మించిన కుమారుడు చనిపోయెను (12:18). ఆబిడ్డ కొరకు దావీదు ప్రార్థించాడు, ఉపవాసమున్నాడు గాని ఫలితము లేకపోయెను.

దావీదుకు అబ్షాలోము అను ఒక కుమారుడుండెను. అతడు పాదవుపాటి తల వెంద్రుకలు గల వాడైన అందగాడు. గాని తిరుగుబాటు చేసి తన తండ్రి రాజ్యమును స్వాధీన పరచుకొననగోరాడు (2 సమూ15:10). యుద్ధ సమయములో అతని తల వెంద్రకలు ఒక చెట్టుకొమ్మకు చుట్టుకొనినందున అతడు గాలిలో వ్రేలాడెను. దావీదు సైన్యాధిపతియగు యోవాబు అబ్షాలోము యొక్క గుండెకు గురిపెట్టి కొట్టిన మూడు బాణములతో అతడు మస్తకి వృక్షమునకు వ్రేలాడుతు చనిపోయెను (2 సమూ 18:15).

అబ్షాలోము యొక్క మరణ వార్తను దావీదుకు తెలియజేయగా "అబ్షాలోమా, నాకుమారుడా, అయ్యో నాకుమారుడా, నీకు బదులుగా నేను చనిపోయిన యెడల ఎంత బాగుండును" అని యేడ్చుచుండెను (2 సమూ 18:33).

దావీదు దేవుని ఆలయమును నిర్మింపగోరెను.గాని అతడు రక్తపాతమును ఎక్కువ జరిగించినందున అది అతని వలన సాధ్యము కాకపోయెను (2 దినవృ 22:7-10). గాని అతని కుమారుడైన సొలొమోను దానిని నిర్మించెను.

దావీదు రాజు సంధ్య వేళ తన మిద్దె మీద నడువగా ఆరంభమైన అతని పాపమును దాని పర్య వసానమును మనము ఇంతవరకు గమనించితిమి. అతని బలహీనఘడియలో శోధనకు గురియై చేసిన పాపము వలన దావీదు రాజు యొక్క తదుపరి జీవితమంతా దాని ప్రతిఫలమననుభవిస్తు వచ్చాడు.

శోధనలో పడకుండా మనము ఎల్ల వేళలా మెలకువగా యుండునట్లు దావీదు నుండి మనము నేర్చుకొందము. పరిశుద్ధాత్మ ద్వారా పేతురు ఇట్లు చెప్పుచున్నాడు; "నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగు చున్నాడు" (1పేతు రు 5:8).

- బెట్టీ టకర్

## పిలువబడిన వారు
## (A called people)

నేడు ఎవడును అపొస్తలుడుగా యుండుటకు పిలువబడుట లేదు. గాని క్రైస్తవులు పిలువబడిన ప్రజలు.

ఆయన చీకటి నుండి ఆశ్చర్య కరమైన తన వెలుగులోనికి పిలిచారు. ఆయన గుణాతిశయములను ప్రచురము చేయుటకు మనము పిలువబడిన వారము (1పేతురు 2:9).

మనము క్రీస్తు వలె బాధనను భవింప వలసి వచ్చినను ఆయన అడుగు జాడలలో నడుచుటకు పిలువబడిన వారము (1పేతురు 2:21).

ఆశీర్వాదమునకు వారసుల గుటకు మనము పిలువబడిన వారము. గనుక మనము కూడ యితరులకు ఆశీర్వాదముగా యుండాలి (1పేతురు 3:9).

మనలను పిలిచిన దేవుడు పరిశుద్ధుడు గనుక మనమును పరిశు ద్ధులముగా యుండాలి (1పేతురు 1:15).

సర్వకృపానిధియగు దేవుడు మనలను పిలిచారు. ఆయనే మనలను సిద్ధ పరచుతారు (1పేతురు 5:10).

మనము పిలువబడిన ప్రజల మని తెలియజేయుటకు పేతురు ఆమాట యొక్క ప్రాముఖ్యతను వక్కా ణించాడు. సువార్త ద్వారా ఆయన మనలను పిలిచారు. ఆయన పిలుపు నకు విధేయులమై అన్ని విషయము లలోను ఆయనకు నమ్మకముగా యుండాలి.

- బెట్టీ ఛోట్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

## సంక్షిప్తవార్తలు

కృష్ణజిల్లా, పరిటాలలో ఉన్న క్రీస్తుసంఘం 26వ వార్షికోత్సవ మహాసభలను తేది, 23, 24 సెప్టెంబర్ 2012 న ఆది,సోమ వారములలో జరిగించిరి. స్థానిక సువార్తీకుడు మురుగుల రాజేంద్రకుమార్ 1986 నుండి ఇక్కడ సువార్తీకునిగా పనిచేయుచున్నారు. వీరి ఆధ్వర్యంలో 23, సెప్టెంబర్, ఆదివారం నాడు వార్షికోత్సవ ప్రత్యేక ఆరాధన జరిగినది. ఆదివారం నాడు జరిగిన ఈ సభలలో సహో॥ రావూరి ఆదినారాయణ గారు ప్రార్ధన చేసిరి. సంఘస్తులు చక్కని కీర్తనలు పాడి దేవుని మహిమపరచిరి. సహో॥ కోట భాస్కరరావు గారు (వెల్లంకి) బైబిల్ పఠనము చేసిరి. సహో॥ యం. రవికుమార్ గారు (ఫెర్రి), సహో॥ యం. ప్రసంగి (గుంటూరు), సహో॥ కోట రవీంద్రనాద్ గారు (నందిగామ), సహో॥ యం రాజేంద్రకుమార్ గారు "క్రీస్తు సంఘము దాని నిర్మాణము" అను అంశముపై చక్కని వాక్యమును బోధించిరి.

24 సోమవారం జరిగిన సువార్త మహాసభలకు సహో॥ యం. రాజేంద్రకుమార్ అధ్యక్షత వహించిరి. సహో॥ షద్రక్ గారు (కేసరపల్లి – గన్నవరం) ప్రార్ధన చేసిరి. సహో॥ యం. ఆశీర్వాదం (జయంతి) బైబిల్ పఠనము గావించిరి. కె.జి. కుమార్‌గారు (తూరంగి) ముఖ్య అతిధిగా పాల్గొని "విశ్వాసము-క్రైస్తవ్యము-క్రీస్తుసంఘము" అను అంశముపై చక్కని వాక్యమును భోదించిరి. సాయంత్రం సభలో కూడా వారు సువార్తను భోదించిరి. డియస్. నెల్సన్ గారు(కిలేశపురం) యస్. బాబురావు గారు (పెద్దపురం), పి.దేవసహాయం గారు (నందిగామ), యం. రవికుమార్ గారు (ఫెర్రి) వాక్యమును చక్కగా వివరించి భోదించిరి. స్థానిక పరిటాల క్రీస్తుసంఘము సభలకు హాజరైన వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేసిరి. రెండు దినములలో కృష్ణా జిల్లాలో నలుమూలల నుండి అనేక స్థానిక క్రీస్తుసంఘముల వారు ఈ మహా సభలలో పాల్గొనిరి.

2012 సెప్టెంబరు 21వ తేదీ శుక్రవారం రాత్రి 7:30 గంటలకు పి.ఎ.యస్. ప్రభాకర్ గారు కాకినాడలో ఏక్సిడెంటులో ఆకస్మికముగా మరణించిరి. ఆయన కీర్తిశేషులు గూటం అప్పారావు గారి రెండవ అల్లుడు. గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాల్ గా వృత్తి విరమణ చేసి గతా ఆరు సంవత్సరములుగా 1120 సువార్త కూటములలో వాక్యోపదేశముగావించి అవిరామ కృషిచేసిరి. ఆయన మంచి వ్యక్తి, మంచి వ్యక్తి. ఆయన విడిచి వెళ్లిన సతీమణి హెప్సీకాంతికుమారిని గూర్చి, కుమార్తె, కుమారుడు, కోడలు, మనుమరాలిని గూర్చి ప్రార్ధించమనవి.

**నవంబరు మొదటివారములో కాకినాడలో జరిగే బైబిలులెక్చర్‌షిప్‌కు హాజరవుటకు సిద్ధపడండి. తప్పకరండి. ప్రార్ధించండి.**

## మాకొక గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

# Satya Vani

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP-VM/KD/02/2012-2014

To

From:
SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004